# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** తేది.18-06-2017.

## పోలీసు అప్రమత్తతతో తప్పి పోయిన బాలికల ఆచూకీ 24 గంటలలో లభ్యం

ది.15.06.2017న పటమట, గురునానక్ కాలనీలో గల పవిత్రాత్మ నికేతన్ ఎన్.జి.ఒ అనాద పిల్లల ఆశ్రమం నుండి ఇద్దరు బాలికలు వెళ్ళిపోయినట్లు ది.16.06.2017వ తేది ఇచ్చిన పిర్యాదు మేరకు అప్రమత్తం అయిన విజయవాడ పోలీసులు, విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ గౌతం సవాంగ్ ఐ.పి.యస్ గారి ఆదేశాలమేరకు ఇంచార్జ్ ట్రాఫిక్ డి.సి.పి శ్రీ క్రాంతిరాణా టాటా గారి ఆద్వర్యంలో ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి ఆటో డ్రైవర్స్‌ను, ఆటో యూనియన్ వారిని, బస్‌స్టాండ్, రైల్వే స్టేషన్ లలో మరియ సీ.సి కెమేరాల ఆదారంగా దర్యాప్తు ప్రారంభించడమైనది. ఈ ఐదు ప్రత్యేక బృందాలు విజయవాడ పరిసరప్రాంతాలు, గన్నవరం, పచ్చిమ గోదావరి జిల్లా, మొగల్‌తూరు, మచిలీపట్నం, ఉయ్యూరు ప్రాతాలలో దర్యాప్తు ప్రారంభిచి చివరికి మరియమ్మ చిన్నాన్న అయిన అయ్యప్ప గారింటిదగ్గర వీరిని గుర్తించడం జరిగింది.

వివరాలలోకి వెళ్ళితే.. తప్పిపోయిన మైనర్ బాలికలు 1) చెరువూరి మరియమ్మ (11సం॥), 2) షరాబు రోహిణీ (13 సం॥), ది.15.06.2017వ తేది రాత్రి సమయంలో ఆశ్రమం నుండి పారిపోయినారు వీరిలో మరియమ్మ సోంత ఊరు మచిలీపట్నం, రోహిణీ సొంత ఊరు పచ్చిమ గోదావరి, మొగల్‌తూరు వీరికి చదువుకోవటం ఇష్టలేక ఆశ్రమంలోని తోటి సహచరుల దగ్గర రూ.200 తీసుకుని ఆశ్రమం నుండి బయటకువచ్చి ఆటోఎక్కి బావాజీ పేట వెళ్ళి అక్కడ నుండి మరో ఆటోఎక్కి విజయవాడ బస్టాండ్‌కు వెళ్ళి అక్కడ నుండి రాత్రి సమయంలో మచిలీపట్న బస్సుఎక్కినారు, బస్సులో ఒక 30సం॥ల ఆడమనిషి ఎక్కడికి వెళ్ళుతున్నారు అని అడుగా మచిలీపట్నం వెళ్ళు తున్నాము అని చెప్పగా ఆ ఆడమనిషి మీరు చిన్న పిల్లలు రాత్రి సమయంలో మీరు వెళ్ళడం మంచిది కాదు అని చెప్పి ఆమె వారి ఇంటికి తీసుకుని వెళ్ళి రాత్రి బోజనం పెట్టి ఆమె ఇంటిలో పడుకోపెట్టుకుని ఉదయాన్నే టిఫెన్ పెట్టి దారి కర్చులు నిమిత్త రూ.60 ఇచ్చి పంపించగా వారిద్దరు మచిలీపట్నం, బష్టాండ్ వద్ద గల యానాది కాలనీలో గల మరియమ్మ చిన్నాన్న అయిన అయ్యప్ప గారి ఇంటికి వెళ్ళిన్నట్లు గుర్తించారు.

ఈ సందర్భంగా డి.సి.పి శ్రీ పాలరాజు గారు మాట్లాడుతూ విజయవాడ నగరం నందు ఈ సంవత్సరం 86 మంది బాలిక తప్పిపోయిన కేసులు నమోదు అయినట్లు అందులో 75 మంది చాలికల ఆచూకి తీసివారిని తీసెకొని రావడం జరిగిదని, 11 మంది బాలిక కేసులు ఆచూకి తెలియల్సి ఉన్నట్లు చెప్పినారు.

త్వరలోనా విజయవాడ నగరంలో నిర్వహించుచున్నటువంటి ప్రవేట్, పబ్లిక్, గవర్నమెంట్ చైల్డ్ హోమ్స్‌ను ఎవరు నడుపుతున్నారో వారందరిని విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారు బద్రతచర్యల దృష్ట్య తీసుకోవాల్సిన చర్యల గురించి సమావేశం ఏర్పాటు చేయనున్నరు ఈ సందర్భంగా తెలిపారు.

ఈ సందర్భంగా బాలికలు తప్పిపోయిన 24 గంటలో వారి ఆచూకి గుర్తించిని పోలీసు సిబ్బందికి, విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారు అభినందనలు తెల్పినారు.

---xx---